క్లుప్తంగా

పారిశుధ్య పనుల తనిఖీ



పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

సుల్తానాబాద్: పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని రజకనగర్‌లో జరుగుతున్న పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. మురికి నీరు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని శానిటేషన్ సిబ్బందికి సూచనలు చేశారు. సూపర్‌వైజర్ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

జూలపల్లిలో జాబ్‌మేళా



పరీక్ష రాస్తున్న నిరుద్యోగులు

జూలపల్లి: హైదరాబాద్‌కు చెందిన ఫార్మాస్యూటికల్ కంపెనీ ఎంఎస్ఎన్ లాబోరేటరీస్, నల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు మండల కేంద్రంలో జాబ్ మేళా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో నిర్వహించిన రాత పరీక్షలో 40 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. అనంతరం ఇంటర్వ్యూ నిర్వహించారు. ఎంఎస్ఎన్ లాబోరేటరీస్ హెచ్‌ఆర్ బ్రహ్మానందరెడ్డి, కంపెనీ హెచ్‌ఆర్ మోహన్, నల్ల ఫౌండేషన్ సభ్యుడు, నిర్వాహకుడు నిజాముద్దీన్ పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని బాపూజీ నగర్‌లో రూ.2.76లక్షలతో చేపట్టిన డ్రైనేజీ పనులను బుధవారం ఎంపీపీ రాసకొండ లక్ష్మి ప్రారంభించారు. కమాన్‌పూర్, సిద్దిపల్లె సర్పంచ్‌లు నీలం సరిత, తాటకొండ శంకర్, ఉపసర్పంచ్ బొజ్జ సాగర్, ఏఎంసీ వైస్‌చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, ఎంపీటీసీలు చంద్రశేఖర్, వెంకటస్వామి, కిషన్‌రెడ్డి, రామారావు పాల్గొన్నారు.

పోచమ్మ బోనాలు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లిలో బుధవారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు బోనాలతో పోచమ్మతల్లి ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించారు.

గొర్రెల యూనిట్లు పంపిణీ

కమాన్‌పూర్: మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన గొర్రె కాపరులకు ప్రభుత్వం పంపిణీ చేసిన సబ్సిడీ గొర్రెల యూనిట్లను బుధవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఆరుగురికి సబ్సిడీ గొర్రెల యూనిట్లు మంజూరైనట్లు సర్పంచ్ పేర్కొన్నారు. పశువైద్యాధికారి దుర్గాప్రసాద్ రెడ్డి, కార్యదర్శి రమ్య పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

కమాన్‌పూర్: మండలంలోని కమాన్‌పూర్, జూలపల్లి, నాగారం, గొల్లపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కమాన్‌పూర్‌కు చెందిన ఫాతిమా అఫ్జల్‌కు రూ.17వేలు, జూలపల్లికి చెందిన కొమురమ్మకు రూ.12వేలు, నాగారానికి చెందిన అభిలాష్‌కు రూ.18వేలు, గొల్లపల్లికి చెందిన నాగపురి అభిలాష్‌కు రూ.18వేల విలువ చెక్కులు అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు, నాయకులు సత్యనారాయణ, మోహన్, తిరుపతి, అఫ్సర్, ఇక్బాల్, రఫీక్, రాజు పాల్గొన్నారు.

గురుకుల ఇంటర్‌కు దరఖాస్తులు

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల(బాలికల) ఇంటర్ హెచ్ఈసీ మొదటి సంవత్సరంలో ఖాళీ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అరుణశ్రీ తెలిపారు. 2022–23లో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అర్హులు 13, 14వ తేదీల్లో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4.30వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9949356336 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

సేవామండల్ నాయకులకు సత్కారం



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి రైల్వేస్టేషన్‌లో నవజీవన్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు మరో మూడు రైళ్ల ఆపేలా చొరవ చూపిన బాబారాందేవ్ సేవామండల్ సభ్యులను బుధవారం సత్కరించారు. సేవామండల్ నాయకులు శ్యాంసుందర్ అట్టల్, దిలీప్ చొరవతీసుకుని కేంద్రమంత్రులు, రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైళ్లకు పెద్దపల్లి స్టేషన్‌లో హాల్టింగ్ కల్పించారని సంఘం నాయకులు ప్రశంసించారు.

చిత్రకథ



ప్రమాదకరంగా మూలమలుపు

కమాన్‌పూర్(రామగిరి): రామగిరి మండలం సెంటినరీకాలనీ నుంచి గోదావరిఖని వెళ్లే కోల్ కారిడార్ ప్రధాన రహదారి జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల సమీపం బొక్కుల వాగు వద్ద ఉన్న మూలమలుపు ప్రమాదకరంగా ఉంది. మూలమలుపు వద్ద ఎదురెదురుగా వచ్చే వాహనాలు కన్పించకపోవడంతో పలుమార్లు ఇక్కడ ప్రమాదాలు జరిగిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. రహదారిపై నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో మూలమలుపు వద్ద పోలీసులు ప్రమాద జోన్‌గా గుర్తించారు. సింగరేణి సంస్థ ప్రమాదాలను నివారించడానికి మూలమలుపు వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని వాహనదారులు, కార్మికులు కోరుతున్నారు.

చిత్రకథ



రోడ్డుపైనే పశువుల సంచారం

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ తెలంగాణ చౌరస్తాలో పశువులు రోడ్డుపై సంచరిస్తున్నాయి. ప్రధాన చౌరస్తా కావడంతో జనాలు, వాహనాదారులు ఇబ్బంది పడుతున్నారు. అటు వైపు నుంచి రావాలంటేనే భయపడుతున్నారు. ఇది ప్రతీరోజు ఇలానే జరుగుతోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వాటిని పశువుల పాకలోకి తరలించాలని స్థానిక ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

కిషన్‌రెడ్డిని కలిసిన సత్యనారాయణ



కిషన్‌రెడ్డితో సోమారపు సత్యనారాయణ

ఫెర్టిలైజర్‌సిటీ: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బుధవారం రామగుండం మాజీ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ కలిశారు. రానున్న ఎన్నికల్లో పార్టీ కార్యాచరణపై మాట్లాడినట్లు తెలిపారు. మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంకు పరిశీలన

కమాన్‌పూర్: రామగిరి మండలంలోని రత్నాపూర్ యూనియన్ బ్యాంకును కరీంనగర్ రీజినల్ హెడ్ అపర్ణ బుధవారం పరిశీలించారు. బ్యాంకులో జరిగే లావాదేవీల వివరాలు, ఖాతాదారులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఏజీఎం మురళీకృష్ణ, చీఫ్ మేనేజర్ విద్యాశంకర్, అసిస్టెంట్ మేనేజర్ చైతన్యకృష్ణ, ఉపేందర్, ప్రవీన్, తిరుపతి ఉన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



బంద్‌లో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ నాయకులు



పెద్దపల్లిరూరల్: ప్రభుత్వ జూనియర్ కాలేజీలో..

గోదావరిఖనిటౌన్: వామపక్ష విద్యార్థి సంఘాలు విద్యారంగ సమస్యలపై మంగళవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని, పాఠ్య పుస్తకాలు అందజేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు గుడిసెల ప్రణీత్, గాజుల వినయ్, అజయ్, విష్ణువర్దన్, చైతన్య పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

కాల్వశ్రీరాంపూర్: విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాగమల్ల సురేశ్ విమర్శించారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్త బంద్ పిలుపు జిల్లాలో విజయవంతమైందని, విద్యార్థులు తరగతులు బహిష్కరించి బంద్‌లో పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థి సంఘాల నాయకులు అనిల్, శ్యాంసుందర్, క్రాంతి, అశోక్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

కేజీ టు పీజీ ఉచిత విద్య అందించాలి

పెద్దపల్లిరూరల్: కేజీ టు పీజీ ఉచిత విద్య అందించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లెనిన్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త బంద్ పిలుపులో భాగంగా పెద్దపల్లిలో విద్యాసంస్థలను మూసివేయించారు. నాయకులు రవీందర్, ప్రశాంత్, శ్రీకాంత్, స్టాలిన్, సాయిరాం, సుమన్, విజ్ఞాన్, శేఖర్, సాయి, ప్రశాంత్, అజయ్, రాహుల్, ప్రవీణ్ పాల్గొన్నారు.

సీపీ చిత్రపటానికి క్షీరాభిషేకం

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం అల్లీపూర్ గ్రామంలో రామగుండం సీపీ రెమా రాజేశ్వరి చిత్రపటానికి బుధవారం క్షీరాభిషేకం చేశారు. వివరాల్లోకి వెళ్తే ఇదే గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి ఈగ మల్లయ్య ఇంట్లో 7న దొంగతనం జరిగిన విషయం తెలిసిందే. ఈ విషయంలో సీపీ స్థానిక పోలీసులను ఆదేశించడంతో సీఐ జగదీష్, ఎస్సై విజేందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దొంగను పట్టుకొని దొంగ నుంచి రూ.11లక్షల నగదు, 6తులాల బంగారం, 25తులాల వెండి రికవరీ చేసి బాధిత కుటుంబానికి అందించారు. దీంతో సీపీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సింగిల్‌విండో చైర్మన్ మహిపాల్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన



ఎలిగేడులో నిరసన తెలుపుతున్న కార్మికులు

ధర్మారం: మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం సిబ్బంది అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు.

మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి

ఓదెల: ప్రభుత్వం పంచాయతీ కార్మికులపై కుట్ర పన్నుతున్న మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పేర్కొన్నారు. ఓదెలలో బుధవారం ఏడో రోజుకు చేరిన పంచాయతీ కార్మికుల సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు. మాజీ ఎంపీటీసీ ముక్తేశ్వర్, నాయకులు ప్రేంసాగర్‌రెడ్డి, రవిగౌడ్, మొండయ్య, సుధాకర్‌రెడ్డి, రమేశ్, విజేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు సుభాష్‌రావు, సంపత్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ సంఘీభావం

మంథని: మంథని ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మె శిబిరాన్ని బుధవారం యూత్ కాంగ్రెస్ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ప్రవీన్, అజీంఖాన్, నాగరాజు, శ్రీనివాస్, ముజీబ్, శ్రీనివాస్, సత్యనారాయణ, మోహన్ ఉన్నారు.

ఎలిగేడు: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీపీ ఉద్యోగ, కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి నిరసన తెలిపారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల లచ్చయ్య, కార్యదర్శి ఎండీ.ఖాజా, కవ్వంపల్లి దేవయ్య, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చంద్రయ్య, నాయకులు కొండయ్య, మొగిలి, నర్సయ్య, సత్యనారాయణ, నర్సయ్య, చిరంజీవి పాల్గొన్నారు.

జూలపల్లి: ఎంపీడీవో కార్యాలయం ఎదుట కార్మికులు అర్ధనగ్నంగా నిరసన తెలిపారు.

కాల్వశ్రీరాంపూర్: కార్మికులు చేపట్టిన నిరాహార దీక్షకు బీజేపీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ పాల్గొని మద్దతు తెలిపారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. కార్మికుల సంఘం అధ్యక్షుడు కలవేన గట్టయ్య, నాయకులు రాజబాబు, లక్ష్మణ్, గౌసుద్దీన్, రామస్వామి, అంజి పాల్గొన్నారు.

ఓదెల: ఓదెలలోని పంచాయతీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. చిటికేసి ప్రభాకర్, మల్లేశ్, దిలీప్, కుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ప్రమాద బీమా చెక్కు అందజేత

కమాన్‌పూర్/గోదావరిఖనిటౌన్: పట్టణంలోని రమేశ్‌నగర్ బ్రాంచి యూనియన్ బ్యాంకులో సాలరీ అకౌంట్ కలిగిన సింగరేణి ఉద్యోగి కుక్కల సంపత్ ప్రమాదంలో మరణించారు. కాగా అతడి భార్య వనితకు ఆర్జీ–3 ఆఫీసర్స్ గెస్ట్ హౌస్‌లో బుధవారం యూబీఐ రీజినల్ హెడ్ అపర్ణరెడ్డి చేతుల మీదుగా రూ.30లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేశారు. యూబీఐ డిప్యూటీ రీజినల్ హెడ్ మురళీకృష్ణ, సింగరేణి సంస్థ డైరెక్టర్లు ఎన్.వీ.కే.శ్రీనివాస్, జి.వెంకటేశ్వరరెడ్డి అందజేశారు. ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు సూధాకర్‌రావు, వెంకటేశ్వర్లు, టీబీజీకేఎస్ నాయకులు గౌతం శంకరయ్య, అధికారులు నాగేశ్వరరావు, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

✦హెల్త్‌కార్డులు పంపిణీ

రామగుండం: సిగ్మా మల్టీ స్పెషాలిటీ హెల్త్‌కార్డులను బుధవారం అంతర్గాం మండల పరిషత్ కార్యాలయం వద్ద బీఎస్పీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి గోలివాడ ప్రసన్నకుమార్, ఆస్పత్రి సీఈవో నరేశ్ చేతుల మీదుగా అందించారు. పీఆర్‌వో శ్రీనివాస్, బీఎస్పీ సీనియర్ నాయకులు జనగామ మల్లేశ్, చిలుక రామ్మూర్తి, కాసర్ల పోషమల్లు, ప్రశాంత్, వికాస్ పాల్గొన్నారు.

✦ఆయుర్వేద వైద్య శిబిరానికి స్పందన

ఓదెల: మండలంలోని మడక గ్రామంలో ఓదెల ఆయుర్వేద హాస్పిటల్ డాక్టర్ కమలాకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. దీర్ఘకాలిక జబ్బులకు డాక్టర్ కమలాకుమారి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సర్పంచు భాగ్యమ్మ పాల్గొన్నారు.

✦మోడల్ స్కూల్‌లో సీట్ల భర్తీకి దరఖాస్తులు

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్‌లో 6వ తరగతి నుంచి పదో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రఘునాథ్ తెలిపారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ కోర్సులు ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థులు అడ్మిషన్ల కోసం సంప్రదించాలని సూచించారు.

✦ఎల్‌వోసీ అందజేత

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన సౌమ్యకి రూ.1.25లక్షల విలువ ఎల్‌వోసీ బుధవారం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అందించారు. నాయకుడు శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

✦రాహుల్ సభ్యత్వాన్ని రద్దు చేయడం అప్రజాస్వామికం

గోదావరిఖని: రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం పూర్తిగా అప్రజాస్వామికమని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా బుధవారం స్థానిక జనక్‌భవన్‌లో నోటికి నల్లగుడ్డలు కట్టుకుని నిరసన ప్రదర్శన నిర్వహించారు. నాయకులు సదానందం, ధర్మపురి, శ్రీనివాస్, లక్ష్మీపతిగౌడ్, జగన్మోహన్, నీరటి సాగర్, వెంకటేశ్వర్లు, రాజయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని అల్లీపూర్, కాట్నపల్లి నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం భూమిపూజ చేయడంతో పాటు అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రారంభించారు.

మూడు గ్రామాల్లో పర్యటన..

మండలంలోని అల్లీపూర్ నూతన గ్రామపంచాయితీ భవనం కోసం ఎన్ఆర్‌జీఎస్ కింద రూ.20లక్షలు, కాట్నపల్లి భవనం కోసం రూ.20లక్షలు, అల్లీపూర్‌లో సీడీపీ నిధులు రూ.10లక్షలు, కాట్నపల్లిలో సీడీపీ, ఎన్ఆర్‌జీఎస్, రూర్బన్, ఎస్ఎఫ్‌సీ, ఎఫ్ఎఫ్‌సీ, జీపీల నిధులు రూ.80లక్షలతో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, ప్రారంభం, భూపతిపూర్‌లోని కమ్యూనిటీ హాల్ ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే మూడు గ్రామాల్లో పర్యటన చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు వసంత, మోహన్‌రెడ్డి, జమున, ఎంపీపీ బాలాజీరావు, రైతుబంధు జిల్లా కన్వీనర్ అనంతరెడ్డి, ఉపసర్పంచ్‌లు శేఖర్, వెంకటేశ్, ఎంపీటీసీలు అనిత, ఫక్కీర్‌యాదవ్, అనూష, ఏఎంసీ చైర్మన్ బుర్ర మౌనిక, సింగిల్ విండో చైర్మన్‌లు శ్రీగిరి శ్రీనివాస్, జూపల్లి సందీప్‌రావు, రైస్‌మిల్ అధ్యక్షుడు తిరుపతి, మాజీ ఎంపీటీసీ భూమేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని వెన్నంపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులను బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కాసారపు లచ్చయ్య, పులి జనార్దన్ రెడ్డి, శ్రీధర్, వీరయ్య, కనుకయ్య, కిరణ్, చంద్రయ్య, రవి, వెంకన్న, శ్రీనివాస్, శంకర్, మైసయ్య, రాజయ్య, సతీశ్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాజకొమురయ్య, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచు రమేశ్, వార్డు సభ్యుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులు పఠనం అలవాటు చేసుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ: విద్యార్థులు చిన్నప్పటి నుంచే పఠనం అలవర్చుకోవాలని గోదావరిఖని స్నేహ సాహిత గ్రంథాలయ వ్యవస్థాపకుడు ఏలేశ్వరం వెంకటేశ్వర్లు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ న్యూమారేడుపాక ప్రభుత్వ పాఠశాల గ్రంథాలయానికి బుధవారం 300 పుస్తకాలు అందజేశారు. గ్రంథాలయంలోనే పఠనం అలవాటు పడుతుందన్నారు.

రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత వైఎస్సార్‌దే

కమాన్‌పూర్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత దివంగత మాజీ సీఎం వైఎస్సార్‌దేనని పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అంటూ ప్రజలపై పెనుభారం మోపుతున్నారని, డిస్కమ్‌లను రూ.50వేల కోట్ల నష్టంలోకి నెట్టేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని బీఆర్ఎస్ ప్రభుత్వం భయపడుతోందన్నారు. రంగ సత్యనారాయణ, అఫ్సర్, రఫీక్, నరసయ్య, రాజు, రవి పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవడంలో విఫలం



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

మంథని: గత ఏడాది కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ మూలంగా వరదలతో నష్టపోయిన రైతులు, పేదవారిని ఆదుకోవడంలో జెడ్పీచైర్మన్ పుట్ట మధు, ఎమ్మెల్యే శ్రీధర్ బాబు విఫలమయ్యారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి, మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ ఆరోపించారు. మంథని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం చెవిలో పువ్వులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. వరదల పంట నష్టం, ఇండ్లు, గోడలు కూలి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందన్నారు. దెబ్బతిన్న, కూలిన ఇండ్లు, పంటలకు నష్టపరిహారం ఇస్తామని సర్వే నిర్వహించి పైసా పరిహారం చెల్లించలేదని విమర్శించారు. ఇరు పార్టీలకు ప్రజలపై చిత్తశుద్ధి లేదన్నారు. నాయకులు ఎడ్ల సదాశివ్, రేపాక శంకర్ ఉన్నారు.

పేద విద్యార్థులకు సేవాసదన్ చేయూత



ఉపకార వేతనం అందిస్తున్న ట్రస్టు సభ్యులు

మంథని: మంథనిలోని సీతారామ సేవాసదన్ బుధవారం పేద విద్యార్థులకు బుధవారం నోట్‌బుక్స్, ఉపకార వేతనాలు అందించింది. మంథని, ముత్తారం, రామగిరి, మల్హర్ మండలాలకు చెందిన 80 పాఠశాలలకు చెందిన విద్యార్థులకు రూ.2లక్షల విలువ చేసే నోట్‌బుక్స్ ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే మండలంలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 10 వరకు చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతి అందించారు. గౌతమేశ్వర చారిటబుల్ ట్రస్టు విద్యా దత్తత పథకం కింద ఆరుగురు పేద విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించారు. ఎంఈవో దాసరి లక్ష్మి, సేవాసదన్ అధ్యక్షుడు కేఎల్ఎన్ హరిబాబు, ప్రధాన కార్యదర్శి, దుద్దిళ్ల గణపతి, శ్రీనివాస్ ప్రహ్లాద్, హరి, గంగాధర్, మహావాది మురళీధర్, పి.భూమయ్య ఉన్నారు.

టీఎస్‌టీఎస్ మాజీ చైర్మన్ జన్మదిన వేడుకలు



పెద్దపల్లి జెండా కూడలిలో వేడుకలు

పెద్దపల్లిరూరల్: పట్టణానికి చెందిన టీఎస్‌టీఎస్ మాజీ చైర్మన్ చిరుమిల్ల రాకేశ్‌కుమార్ జన్మదిన వేడుకలు బుధవారం పెద్దపల్లిలో నిర్వహించారు. పట్టణంలోని జెండాకూడలిలో, మండలంలోని హన్మంతునిపేటలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. నాయకులు మోబిన్, ఉప్పురాజు, సతీశ్‌గౌడ్, స్వామి, శివకుమార్, మనోజ్, తిరుమల్‌రావు, విద్యాసాగర్, సుమన్, గట్టయ్య, ఓదెలు, ఆసిఫ్, సంపత్, లక్ష్మణ్, నాగరాజు, శిరీష, సంతోష్, సందీప్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

జూలపల్లి: మండలంలోని కాచాపూర్‌లో కందుకూరి సాయికుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కంది చొక్కారెడ్డి, మాజీ సర్పంచ్ అడప లక్ష్మన్, నారగోని శంకరయ్య, గండు భగవంతరావు, దాడి మల్లేశ్, ముత్యాల బీమరెడ్డి, సచిన్ అనిల్, లచ్చయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: బీఆర్ఎస్ అధికార ప్రతినిధి డాక్టర్ చిరుమల్ల రాకేశ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఆయన అభిమానులు బుధవారం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ యాదవ సంఘం మండల కన్వీనర్ మేడుదుల రాజ్‌కుమార్ యాదవ్ నేతృత్వంలో వేడుకలు నిర్వహించారు. వెన్నంపల్లి ఎంపీటీసీ జట్టి దేవేందర్, ఏఎంసీ మాజీ చైర్మన్ జిన్న రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఎలిగేడు: మండల కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బింగి రాజు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ధూళికట్టలో ఇరుగురాల ప్రశాంత్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ధూళికట్ట సర్పంచ్ గొల్లె కావేరి, మాజీ ఎంపీటీసీ భూమేశ్, రాజు, భూర్ల సత్యనారాయణ, బోయిని సత్యం, శ్రావణ్, లచ్చయ్య, సంజీవ్, వినోద్, రవి, సతీశ్, మహేశ్, మహేందర్, నాగేందర్, సాయిరామ్, శ్రీశైలం పాల్గొన్నారు.

పద్మశాలీలను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం



ర్యాలీ నిర్వహిస్తున్న దాసరి ఉష

సుల్తానాబాద్: ఎన్నికలప్పుడే ఓటర్లు గుర్తుకు వస్తారని, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మొద్దని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. పట్టణంలోని గాంధీనగర్‌లో బుధవారం బీఎస్పీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పద్మశాలీలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 20లక్షల మంది పద్మశాలీలు ఉంటే కనీసం ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోవడం సిగ్గుచేటన్నారు. బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేశ్‌పటేల్, అసెంబ్లీ కోశాధికారి ఎండీ రియాజ్, మండల అధ్యక్షుడు బోయిని రంజిత్, మండల ప్రధాన కార్యదర్శి క్యాదరి రమేశ్, మండల కోశాధికారి ఆల్లెపు చంద్రశేఖర్, నాయకులు కుమ్మరికుంట రవికుమార్, సీపెల్లి కొమురయ్య, కొర్రె కిరణ్, బీవీఎఫ్ జిల్లా కన్వీనర్ మచ్చ రాహుల్, స్థానికులు గోలి శ్రీనివాస్, బొద్దుల చక్రపాణి, ఇనగంటి ఆగయ్య, తుమ్మ రాజేశం, ఎల్ల వీరేశం, నల్ల రాయమల్లు, కుర్మ రాజేశం, బుల్లి రాజయ్య, ఇనుగంటి చంద్రమౌళి, ఎల్లె నాగభూషణ్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



కాల్వశ్రీరాంపూర్‌లో దిష్టిబొమ్మ దహనం

యైటింక్లయిన్‌కాలనీ/కమాన్‌పూర్/మంథని/రామగుండం/ఓదెల/కాల్వశ్రీరాంపూర్/ఎలిగేడు: రైతులను అవమానించేలా కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం జిల్లావ్యాప్తంగా పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లోని బీఆర్ఎస్ నేతలు రైతులతో కలిసి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



రామగుండంలో దిష్టిబొమ్మ దహనం

జూలపల్లి/కాల్వశ్రీరాంపూర్/గోదావరిఖని/రామగుండం/పాలకుర్తి: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి దిష్టిబొమ్మలు దహనం చేస్తున్నందుకు నిరసనగా బుధవారం జిల్లావ్యాప్తంగా ఆయా మండల కేంద్రాల్లోని సబ్‌స్టేషన్ల ఎదుట కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. తెలంగాణ రైతాంగాన్ని అయోమయానికి గురిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం తీరును వ్యతిరేకిస్తూ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.